# 17న విశాఖకు సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్

**స్వాగతం పలకనున్న పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు**

**విశాఖ జిల్లా కలెక్టర్ మరియు సిఐఎస్ఎఫ్ విశాఖ యూనిట్**

**విశాఖపట్నం, న్యూస్ విజన్:** సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 56వ స్థాపన దినోత్సవం సందర్భంగా, "సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం" అనే థీమ్‌తో దేశవ్యాప్త సైక్లోథాన్‌ను నిర్వహిస్తున్నారు. భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. గౌరవనీయ హెూం శాఖా మంత్రివర్యులు శ్రీ అమిత్ షా మార్చి 7 న అరక్కోణం, తమిళనాడు నుండి సైకిల్ ర్యాలీని వర్చువల్‌గా ప్రారంభించారు. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు మరియు పేలుడు పదార్థాలు వంటి ముప్పులపై వారికి సూచనలు ఇవ్వడం ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యం . స్థానికులు మరియు భద్రతా సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ముఖ్యంగా యువతకు మాదక ద్రవ్యాల ముప్పు మరియు తీర భద్రత ప్రాముఖ్యత గురించి చైతన్యం కల్పించడమే ప్రధాన లక్ష్యం. ఈ సైక్లోథాన్ మార్చి 17న విశాఖపట్నంకు చేరుకోనుంది. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో ర్యాలీకి సాంప్రదాయ స్వాగతం అందించేందుకు బీచ్ రోడ్ లో విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.ఇక ర్యాలీని కొనసాగించేదుకు వీలుగా 18 వ తేదీన ప్రత్యేక సెండ్-ఆఫ్ కార్యక్రమం నిర్వహించనుంది. సైక్లోథాన్‌కు ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ స్థానిక ప్రజలను చైతన్య పరచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది, ముఖ్యంగా యువతలో తీర భద్రతపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించనుంది.




CISF


CISF




CISF


CMR
CISF
CISF
COASTAL
CYCLOTHON


CMR
SHOPPING MALL
CMR
SHOPPING MALL
CISF
CISF
COASTAL
CYCLOTHON


CMR
SHOPPING MALL
CISF

# 17 को विशाखापत्तनम पहुंचेगा "सुरक्षित तट, समृद्ध भारत"



विशाखापटणम, मार्च 15, निघा आजतक अपने 56वें घ्स्थापना दिवस के अवसर पर, केंद्रीय औद्योगिक सुरक्षा बल (सीआईएसएफ) ने "सुरक्षित तट, समृद्ध भारत" थीम के साथ एक राष्ट्रव्यापी साइक्लोथॉन का शुभारंभ किया। यह ऐतिहासिक रैली भारत की मुख्य भूमि के सम्पूर्ण समुद्र तट को पार करने वाली पहली साइकिल यात्रा है। इस रैली को माननीय गृह एवं सहकारिता मंत्री श्री अमित शाह ने 7 मार्च 2025 को आरटीसी अरक्कोणम, तमिलनाडु से वर्चुअल माध्यम से हरी झंडी दिखाकर रवाना किया। साइक्लोथॉन का प्राथमिक उद्देश्य तटीय समुदायों को राष्ट्रीय सुरक्षा के बारे में संवे. दनशील बनाना तथा आतंकवाद, मादक पदार्थों की तस्करी, हथियारों और विस्फोटकों जैसे खतरों के बारे में जागरूकता बढ़ाना है। इसका उद्देश्य स्थानीय समुदायों और सुरक्षा एजेंसियों के बीच बेहतर समन्वय को बढ़ावा देना तथा तटीय सुरक्षा को बढ़ाना भी है। युवाओं को नशीली दवाओं के दुरुपयोग के खतरों और तटीय क्षेत्रों की सुरक्षा के महत्व के बारे में शिक्षित करने पर विशेष ध्यान दिया जाएगा। साइक्लोथॉन 17 मार्च 2025 को विशाखापत्तनम पहुंचेगा, जहां विशाखापत्तनम बंदरगाह प्राधिकरण (वीपीए) प्रतिभागियों के लिए पारंपरिक स्वागत का आयोजन कर रहा है। अगली सुबह, 18 मार्च 2025 को, वीपीए एक विदाई समारोह आयोजित करेगा, जिसके दौरान साइक्लोथॉन को समुद्र तट के साथ अपनी यात्रा जारी रखने के लिए रवाना किया जाएगा। डॉ.एम. अंगमुथु, आईएएस, अध्यक्ष, वीपीए, स्वागत और विदाई दोनों कार्यक्रमों के मुख्य अतिथि होंगे। विशाखापत्तनम जिला कलेक्टर, विशाखापत्तनम प्रशासन के अधिकारी और पोर्ट सीआईएसएफ विंग भी कार्यक्रम में भाग लेंगे। इस अवसर पर विशाखापत्तनम बंद. रगाह प्राधिकरण स्थानीय समुदाय को शामिल करने के लिए सांस्कृतिक कार्यक्रमों का आयोजन कर रहा है, जिसमें तटीय सुरक्षा जागरूकता को बढ़ावा देने में युवाओं को शामिल करने पर विशेष ध्यान दिया जाएगा।






# 17న విశాఖకు

# సీఐఎస్ఎఫ్ సైకిలోథాన్

## స్వాగతం పలకనున్న పోర్ట్ చైర్ పర్సన్ అంగముత్తు, కలెక్టర్, సీఐఎస్ఎఫ్ విశాఖ యూనిట్

లీడర్ SANCHALANA VAARTHA PATRIKA LEADER

విశాఖపట్నం, న్యూస్ లీడర్, మార్చి 16: సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 56వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 'సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం' అనే థీమ్‌తో దేశవ్యాప్త సైకిలోథాన్ నిర్వహిస్తున్నారు. తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. కేంద్ర హెూంశాఖా మంత్రి అమిత్ షా ఈ నెల 7న తమిళనాడులోని అరక్కోణం నుంచి ఈ సైకిల్ ర్యాలీని వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెల్సిందే. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు వంటి ముప్పుపై ప్రజలకు సూచననివ్వడం ఈ సైకిల్ థాన్ ప్రధాన లక్ష్యంమని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికులు, భద్రతా సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, యువతకు మాదక ద్రవ్యాల ముప్పు, తీర భద్రత ప్రాముఖ్యత గురించి చైతన్యం కల్పించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సైకిల్ థాన్ ఈ నెల 17న విశాఖ చేరుకోనుంది. ఈ సందర్భంగా విశాఖ పోర్ట్ ఆధ్వర్యంలో ర్యాలీకి స్వాగతం పలికేందుకు బీచ్ రోడ్ లో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ర్యాలీని కొనసాగించేదుకు వీలుగా 18న ప్రత్యేక సెండాఫ్ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. సైకిల్ థాన్ కు ఫ్లాగాఫ్ చేయనున్నారు. కార్యక్రమానికి పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు ప్రధాన అతిథిగా, కలెక్టర్ హరే%శీ%ధిర ప్రసాద్, పరిపాలనా అధికారులు, పోర్ట్ సీఐఎస్ఎఫ్ సిబ్బంది కూడా హాజరు కానున్నారు. అంతే కాకుండా ప్రజల్ని చైతన్య పరిచేందుకు పోర్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.